# S.V.C.R GOVERNMENT DEGREE COLLEGE,
# PALAMANER
## DEPARTMENT OF CHEMISTRY

## DISTRICT LEVEL POSTER PRESENTATION COMPETITION

**Date: 24-02-2020**

The Department of Chemistry in association with DRC-Palamaner has been organized "District Level Poster Presentation Competition" on the following three themes.

1. Periodic Table of Chemical Elements-Impact on Human Welfare.
2. Environmental Related Issues and Solutions.
3. Material Science and Nanotechnology.

18 students from the different Government Degree Colleges from the Chittoor District participated in Poster Presentation Competition. Prizes are given to the winners and participation certificates are given to all contestants. The winners from different themes are listed below.

| Prize | Name & address of the winner in theme-1 | Name & address of the winner in theme-2 | Name & address of the winner in theme-3 |
|---|---|---|---|
| 1st | G.Purushotham PVKN Govt.College (A), Chittoor. | A.M. Gayathri PVKN Govt.College (A), Chittoor. | K. Latha SVCR Govt. Degree College, Palamaner. |
| 2nd | R. Jayanth SVCR Govt. Degree College, Palamaner. | P. Arshiya Begum SVCR Govt. Degree College, Palamaner. | G. Haripriya PVKN Govt.College (A), Chittoor. |
| 3rd | S. Govindarajulu Govt. Degree College, Kuppam. | A. Haritha SVCR Govt. Degree College, Palamaner. | M. Jayanthi SVCR Govt. Degree College, Palamaner |






# పర్యావరణ సమస్యలపై పోస్టర్ ప్రదర్శన






**సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ బాబు**

**పలమనేరు:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లాస్థాయి పోస్టర్ ప్రదర్శన స్థానిక డిస్ట్రిక్ట్ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. నానో టెక్నాలజీ, పర్యావరణ సమస్యలు– పరిష్కారాలు, రసాయన మూలకాలు–మానవాళి మనుగడ తదితర అంశాలపై విద్యార్థులకు పోస్టర్ ప్రదర్శన నిర్వహించారు. ఇందులో జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన 18 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపల్ బాబు తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన చిత్తూరు పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.ఆనంద్‌రెడ్డి మాట్లాడుతూ డీఆర్సీ చేపట్టే ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానంపై పట్టు పెరుగుతుందన్నారు. విద్యార్థుల మధ్య విషయాన్ని పంచుకోవడం ద్వారా కొత్తవిషయాలు, మెలకువలు నేర్చుకోవచ్చన్నారు. పోటీల్లో పురుషోత్తం, గాయత్రి చిత్తూరు, లత పలమనేరు డిగ్రీ కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. వీరికి డీఆర్సీ నోడల్ కార్యదర్శి శశికళ బహుమతులను అందజేశారు. వైస్ ప్రిన్సిపల్ విజయశేఖరం, స్థానిక డీఆర్సీ కార్యదర్శి శివశంకర్‌రెడ్డి, అధ్యాపకులు శ్రీదేవి, భా నుప్రకాష్, చిన్నారెడ్డి, బాలాజీలు పాల్గొన్నారు.

# సైన్స్‌పై విద్యార్థులు పట్టు సాధించాలి

పలమనేరు, ఫిబ్రవరి 24 : సైన్స్‌పై విద్యార్థులు పట్టు సాధించాలని చిత్తూరు పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ ఆనందరెడ్డి పేర్కొన్నారు. పలమనేరులోని శ్రీ వర్రచెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం నానో టెక్నాలజీ, పర్యావరణ సమస్యలు - పరిష్కారాలు, రసాయనిక మూలకాలు-మానవాళి మనుగడలో పాత్ర అనే అంశాలపై పోస్టర్ల ప్రదర్శన నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ కళాశాలల నుంచి 18 పోస్టర్లను విద్యార్థులు ప్రదర్శించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పీవీకేఎన్ కళాశాల అధ్యాపకుడు ఆనందరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్‌లో విషయ పరిజ్ఞానాన్ని తోటి వారితో పంచుకోవాలని సూచించారు. ఈ పోటీలో చిత్తూరు పీవీకేఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు పురుషోత్తం, గాయత్రి, పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని లత ప్రథమ బహుమతి సాధించారు. రెండు, మూడు బహుమతులు పొందిన విద్యార్థులకు నోడల్ డీఆర్సీ కార్యదర్శి శశికళ బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ విజయశేఖరం, అధ్యాపకులు పాల్గొన్నారు.



బహుమతి అందజేస్తున్న డాక్టర్ శశికళ తదితరులు

# కళాశాలలో పోస్టర్ల ప్రదర్శన

**పలమనేరు, న్యూస్‌టుడే:** జిల్లాస్థాయి పోస్టర్ల ప్రదర్శన ద్వారా ఒక కళాశాలకు చెందిన విద్యార్థుల నుంచి మరొక కళాశాల విద్యార్థులు విజ్ఞానాన్ని సంపాదించవచ్చునని చిత్తూరు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆనందరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో పోస్టర్ల ప్రదర్శన నిర్వహించారు. వివిధ అంశాలతో ప్రతి కళాశాల ఒక పోస్టర్‌ను ముద్రించి వాటిని జిల్లాలోని అన్ని కళాశాలలకు పంపడం మంచి పరిణామమన్నారు. పోస్టర్లు ప్రదర్శించిన కళాశాల విద్యార్థులు పురుషోత్తం, గాయత్రి, పలమనేరు ప్రభుత్వ కళాశాల విద్యార్థి లత ప్రశంసా పత్రాలను అందుకున్నారు. కార్యక్రమంలో పలమనేరు కళాశాల ప్రిన్సిపల్ బాబు, వైస్‌ప్రిన్సిపల్ విజయశేఖర్, అధ్యాపకులు పాల్గొన్నారు.



ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న విద్యార్థిని